సకలేశ్వర శతకములు

13373

సంగమేశ్వర శతకము.

ఇది

గుంటూరుజిల్లా నందూరు పురనివాసి

నందూరు లక్ష్మీనరసింహారావుచే

రచియింపఁబడెను.

ప్రథమముద్రణము 1000, ప్రతులు

1924

ఇస్లామియా ప్రెస్సు.

పిఠాపురము.

గ్రంథకర్త కాపీరైటు] [వెల ౧

శ్రీ

సకలేశ్వరశతకము.

ఇది

గుంటూరుజిల్లా నండూరు పు[illegible]

నండూరు లక్ష్మీనరసింహారావు[illegible]

రచియింపఁబడియె.

ప్రథమముద్రణము 1000, ప్రతులు

1924

ఇస్లాంయా ప్రెస్సు,
పిఠాపురము.

రిజిష్టర్డు కాపీరైటు] [వెల 0—6—0

పీఠిక.

ఇది శ్రీమిత్రులు నందూరు లక్ష్మీనరసింహరావు గారు రచించినది నాయొద్దకుఁ దప్పులేమైనున్న దిద్దుమని పంపియుంచినారు. వీరి శాస్త్ర మూలాగ్రముగాఁ జదివి మిక్కిలి సంతోషభరితుఁడనైతిని. వీరియొక్క యుదారాశయము, భక్తి, ఆవేశము, ఆత్మసమర్పణము, తన్మయత్వము నిష్ప్రత్యూహయోగికమైన జ్ఞానసంపత్తి యందందుఁ బొడసూపినపుడెల్ల ప్రశంసింపక తీరినదిగాదు. ఈ గ్రంథమునందుఁ గొన్ని వ్యాకరణ దోషములు లక్షణ విరుద్ధప్రయోగములు కలవు. అవిసాధ్యమైనంతవరకు దిద్దినాఁడను. ఈ శతకమునకు మకుటము గిరిజాహృదయేశ యని కలదు. గిరిజాహృదయేశ యని యుండవలయును. అట్లున్న గణము పోవును. "గిరిసుతాధీశ" అని దిద్దెదమంటే శతమునందు "నగసుతగురు కర్ణశల్య" అను ప్రయోగము గలదు. "గిరిజ" అనునది తత్సమ పదము చేసికొని "హృదయేశ" అనునది సమాసము చేయవచ్చునని యట్లే యుంచితిని.

ఈ సకలేశ్వర శతకమునకు విపులమైన విమర్శనా పూర్వకమైన పీఠికను వ్రాసిపెట్టుటకై గ్రంథకర్తగారితో నేను నొడివితినిగాని పరిస్థితులను సాగినదికాదు. ఇందు శ్రీ పరమేశ్వరుని విషయము భక్తులు కవులగుట వలన భక్తియు దోషకళంకముగా నీశ్వరుని కీర్తించుట అసంకీర్తనమే యనుచిత కవితాధారకు మూలాధారము. ఇట్టివారు కవులలోఁ జాలమంది గలరు. అందు మన యీ నరసింహరావు గారొకరు. వీరి సకలేశ్వర శతకము చాల హృద్యమనుదముగా నున్నది. ఎంతైన నీపద్యము లున్నను భాగవతములో "అపశబ్దంబులు గూడియున్ హరిచరిత్రాలాపముల్ సర్వపాపపరిత్యాగంబులు సేయు" అని గలదు. కావున శ్లాఘనీయము.

నీకవి చాల గ్రంథములు పఠించి తన యిష్టదైవమైన శంకరుని మహాత్మ్యముల నెల్ల మిక్కిలిగాఁ గొనియాడి తన జన్మము సార్థకము గావించుకొనియెను. కొన్ని యచ్చుతప్పులను బడినవి.

పిఠాపురం ⎫
ది 17 8 24. ⎭

ఇట్లు,
[illegible]

మహా జనాభి ప్రాయములు.

ఇది శ్రీ నందూరు లక్ష్మీనరసింహా రావు గారు నందూరు గ్రామమందున్న ఈశ్వరుని పైని చెప్పిన పద్యములు. పద్యము లన్నియు సీసములు. అనుపూర్వికముగ మన దేశమున వచ్చుచున్న కవితా సంప్రదాయము ననుసరించిన దాటిన ట్లు దీనియం దగుపడ లేదు. శ్రీనాథాదుల సీసములవలె నుండి శైలిని ధార గలిగి యున్నది. అచ్చటచ్చట పరమేశ్వరుని గూర్చి చేయఁబడిన రూప కల్పనము చాల బాగున్నది. భక్తుని యొక్క వేదన కూడ గ్రంథమున గనుపడక పోలేదు. గ్రంథక ర్తయిటే యింకకొన్ని గ్రంథములు వ్రాయుటకు ప్రోత్స హించు చున్నారము

(ఇట్లు 24జూ 24 వెలువడిన గుంటూరు పత్రిక)

తే॥ గీ॥ విదిత శ్రీ సకలేశ్వర • శతకము చు ర
చించె నందూరు మా నర • సింహరావు
ధన్యుఁ డన్నిట కృతిని సా • మాన్య నరున
కిడక శివున కిచ్చెను జ్ఞాన • మెసఁగ మెసక ॥

రా ॥ గో ॥

దేవదారు ద్రావకము.

ఇది జగత్ప్రసిద్ధమైన దివ్యౌషధము. దీనివలన సమస్త వ్యాధులు పోవును. అనఁగా వంటిపైవేయు కురుపులు మత్సలు వగైరాలు లోపల జ్వరాది వ్యాధులు సులభముగా కుదురును. సీసా 1కి రు 1-3-0 లు.

దొరయువారు:—యం. యు. మె. పా. అందుకో పిఠాపురం.

శ్రీసకలేశ్వర శతకము.

శ్రీ కంఠ సురవార • సేవిత శృంగార
భక్తమందార సం • భవ విదూర
గౌరీ మనశ్చోర • కారుణ్య విస్తార
దుష్టసంహార ని • ర్దిష్టశూర
గంగా జటాభార • కైలాస సంచార
సురుచిరాకార బం • ధుర విచార
వారాశి గంభీర • వైరివీరవిదార
శుభతారహార స • న్నిభ శరీర॥

చోర దనుజాపహార త్రి • శూల ధార
భయ విపద్ఘోర దావాగ్ని • వర్షధార
గిరిజ హృదయేశ సంతూరు • పురనివాస
స్ఫటిక సంకాశ సకలేశ • భవవినాశ॥

శ్రీ పరశేశ్వర శతకము.

సీ॥ నీవు పృథ్వ్యాప్యంబువుల్ • నింగిపావకనమీ
రాధి భూతాత్మకం • బగుచునుండి
ఆదిత్య కమలా హి • తాంగారకాది వ
వగ్రిహంబులనంగఁ • బరగుచుండి
బ్రహ్మవిష్వక్సేన • పశుపతి మున్నగా
నమర బ్రహ్మర్షిముఖుఁ • లనఁగనుండి
నిత్యశుద్ధ శ్రౌత • సత్యంబులును యజ్ఞ
ములును లోకత్రయం • బులుగనుండి॥
సర్వమూర్తివి నీవనఁ • జాలుచుండి
జీవులను బొమ్మలంబుగఁ • జేసినావు ॥గిరి॥ 2

త్ర బుల . ఘా మజన్మ
మత్యుత్తమంబని • కార్యవరులు
అందు విప్రకులంబు • నందు జన్మించుట
యనఁగ మహోత్కృష్ట • మనిరి ధాత్రి
దానఁ బురుషుఁడౌచు • దనివి వర్ధిల్లుట
పూర్వ భవార్జిత • పుణ్యమనిరి
అందు బ్రహ్మజ్ఞాన • మమరి నీపదభక్తి
గల్గుటయే మహా • ఘనతయనిరి॥
గాని నినుగొల్చి ముక్తిని • గాంచువాఁడె
ధన్యుఁడన్నట విబుధవ • రేణ్యుఁడతఁడు ॥గి॥ 3

సీ॥ శతవత్సరంబుల • మితియందు రాత్రుల
యందు నిద్రను గొంత • హానమునొందు
బాలవృద్ధత్వాది • బాధల గొంతయుఁ
గొంత పొట్టకొరుల • కొలువునందు
కొంత వ్యాధులచేత • గుందుటవలనను
కొంత వియోగాది • వంతవలన
పతి సుతాదులగాంచు • వంతనంబునఁ గొంత
పరుల బాధించు పా • పమునఁ గొంత
యున్న వెన్నియొ నిట్లాయు • యువుసుమిఁక
నిన్ను భజియించు టెన్నఁడో • నీలకంఠ ॥గి॥ 4

సీ॥ నీపాద పద్మముల్ • నెరనమ్మి సంయము
లాస గైకొనిరి కై • లాస పదవి
నినువేడి సగరుము • న్మనుమఁడు తాతల
గంగచేఁ బుణ్యలో • కంబుఁ జేర్చె
నినుఁ దపంబొనరించి • ఘనుఁడు మార్కండేయ
ముని చిరంజీవియై • మనియె ధాత్రి
నిను ధ్యాన మొనరించి • నిర్జరుల్ విషరాశి
బోనాడి యమృతంబుఁ • బుచ్చుకొనిరి॥
భక్తులకు నెల్ల పెరటి క • ల్పకము నీవు
నీకు సమ మెవ్వఁడీ ధాత్రి • నిగమవంద్య ॥గి॥ 5

శ్రీ వకతేశ్వర శతకము.

సీ॥ మానము లెవరంచు • మానముల్దెగ దువ్వి
గర్వింపదాననే • మనత గల్గు
లేని గంభీరత్వ • మూని దంభంబున
గులుకంగ దాననే • గొప్పయొప్ప
ఇందుఁడవగుదీవు • చందుఁడ వగుదని
నర నుతి సేయనే • నాణ్యముండు
అధికారమొప్ప నా • కనుచు సజ్జనకదం
బము లేఁచదాననే • ఫలితముండు
ఇట్టి దుష్టపు చర్యల • నేమిగల్గు
చెన్ను వహియించు నీభక్తి • చేతగాక ॥గిరి॥ 6

సీ॥ బాణాసురుండెట్టి • బాంధవుండగునంచు
గావలి వాకిట • గాచినావు
ఘనుఁడు మార్కండేయ • మునినీకుఁ జుట్టమా
మెసఁగఁ బూర్ణాయువె • ట్లిచ్చినావు
గుహ్యకేశ్వరుఁడెట్టి • కూర్మిభక్తుండు నీ
కలకాపురంబిచ్చి • నిలిపినావు
పాండు నందనుఁడెట్టి • పరమశిష్యుఁడు నీకు
పశుపతాస్త్రంబిచ్చి • బనిపినావు
నిక్కముగ వీరియందున్న • నెక్కువేమి
నీకు వీరందఱికివలె • నేనుగాన ॥గిరి॥ 7

సీ॥ చంద్రసూర్యులు రథ • చక్రంబులుగ భూమి
యరదంబు వేదము • లశ్వములుగ
నలువ సారథియునై • నభమువిల్లునుగాగ
మాధవుండొప్పెడి • మార్గణముగ
హాటకాచలవరం • బమరుచాపపు ముల్కి
యై నిలింపులు సేన • లై భవాని
శక్తిరూపంబుచే • సాయమొనర్పంగ
నీవు రుద్రుండవై • నిలిచియనిని॥
దుష్ట రాక్షస నికరంబు • ద్రుంచిలోక
పాలనము సేసి సజ్జన • పాళినేలు ॥గిరి॥ 8

సీ॥ లోకాళి ఫణముపై • వీకవహించిన
కాల సర్పము చేతి • కంకణంబు
పదునాల్గు భువనముల్ • భస్మరాసిగఁజేయ
నోపు హాలాహలం • బోగిరంబు
సర్వభక్షకుఁడునై • జగమంత విహరించు
నట్టి పావకుఁడు నీ • కైన కన్ను
ఖలవిదూరత్వంబు • గావించునట్టి శ్రీ
విష్ణువే నీకగు • పెద్దవిల్లు॥
ఇన్ని కల్గిన నీవేడ • యితరులేడ
యితరులనుగొల్వ కూక్షుమి • కేట్లుగల్గు ॥గిరి॥ 9

సీ॥ *షడ్భాస్త్రములనుదా • జదివిమించినను శే
దరయ సమాధుల • యందులేదు
జప తపాదుల లేదు • శౌచస్థితుల లేదు
పొందుగా యోగాదు • లందులేదు.
మంత్ర తంత్రాదుల • స్మరిలేదు యోగాన
నాది సాధనములం • దద్దిలేదు
కాషాయ వస్త్రముల్ • గట్టిమెట్టినలేదు
వనముల సంచరిం • చినను లేదు॥
గాని మోక్షంబు నీభక్తి • గల్గినట్టి
పుణ్యపురుషుల సొమ్మంద్రు • బుధజనంబు॥గిరి॥ 10

సీ॥ చరణాన నాధార • చక్రంబునను గప్పి
హంసను హృదయంబు • నందుజేర్చి
దాని స్వాధిష్ఠాన • దళములందునఁ జేర్చి
యపుడు పూనికపీడ • క చోటువాపి
మణిపూరకంబున • మతినిల్పి విడువక
బూని యనాహతం • బునకుఁ జేర్చి
మొనసి యాజ్ఞా చక్ర • మునఁ జేర్చియును సహ
స్రార చక్రంబున • సరగజేర్చి॥
సర్వ సంగంబులను వీడి • సాధుయోగి
చూడఁజూడంగ నీ న్న • చొప్ప దెలియు ॥గిరి॥ 11

సీ॥ తులలేని ధనరాసి • గలిగి వర్ధిల్లెడి
గుహ్యాకేశ్వరుఁడు నీ • కూర్మి సఖుఁడు
పంచ భక్ష్యాన్నము • లురగఁబెట్టెడి తల్లి
యైన భవాని నీ • కతివమిన్న
బలులు షణ్ముఖ వీర • భద్ర విఘ్నేశ్వరా
దులు నీకు పుత్రులౌ • దురు శశాంక
నందీశ్వరాది స • ద్భృందంబు నీచేత
పాలింపఁబడు మహా • ప్రమథ గణము॥
పూజ్యతను లావ్రనను మహా • భోగమునను
ఇలను నీతుల్య మెవరౌదు • రిందు భూష॥గిరి॥ 12

సీ॥ సర్వజ్ఞ పశుపతీ • శంకర చంద్ర శే
ఖర మహేశ్వర యిందు • ఖండభూష
గిరిశ మృత్యుంజయ • గీర్వాణ వందిత
శూలి శర్వేశ్వర • సుజనపోష
భూతేశ పాపారా • ట్భూవ గణాధిప
శితి కంఠ హార హారా • శ్రిత విచార
గంగా జటాజూట • గగన కేశవిలాస
సుర వందితా కార • దురితదూర॥
అంచు వినుతించు నట్టివాఁ • డవని యందు
నధికుఁడను పూజ్యుఁడును వాని • కవసి దెద్ది॥గిరి॥13

శ్రీ సకలేశ్వర శతకము.

సీ॥ శివుని కోవెలలకుఁ • జేరని పాదముల్
పాదముల్ గావవి • పాదపములు
జితసూన శరుని బూ • జింపని హస్తముల్
హస్తము ల్గావవి • హస్తి హస్త
ములుపురాంతకు వేడఁ • బోవని యానోరు
నోరుగాదది దరీ • ద్వారచయము
హరుని పాదంబుల • కర్థిమొ్రక్కనితల
తలగాదు రుబ్బు పొ • త్రంబెగాక॥
అవని నీపూజనముసేయ • నట్టిజనుఁడు
జనుఁడుగాడయ్యె చలియించు • శవముగాక॥గిరి॥ 14

సీ॥ వనము భూమ్యాకాశ • వాయు తేజఁబులు
పంచ భూతఁబులై • పరగుచుండు
రూఢి గంధస్పర్శ • రూపశబ్దాదులు
పంచ తన్మాత్రలై • పరిఢవిల్లు
పాదవాక్పాణి యుపస్థపాయువులైదు
కర్మేంద్రియంబులై • ఘనతఁగాంచు
చక్షు జిహ్వాఘ్రాణ • చర్మశ్రోత్రాదులు
చెలఁగి జ్ఞానేంద్రియం • బులుగ దనరు
అలమనోబుద్ధి య • హంకారచిత్తంబు
లంతరింద్రియములై • యతిశయించు॥
ఇందు నీవాత్మ రూపివై • నిమిడియుండి
స్థూల రూపుందు నానొప్పు • శూలిపీవు॥గిరి॥ 15

సీ॥ కాటితేఁడనుచు లో • కంబు వాకొనఁగనా
పాపము ల్గాల్చవే • పరమ పురుష
గంగాధరుండనం • గను జేరి మతోదరన్
సపవిత్రుఁ జేయవే • నన్ను శాంగ
భూతి రుద్రాక్ష పరి • పూత ధారివనంగ
భూతి నొసంగవే • భుజగ భూష
భక్తవత్సలుఁడంచు • భవ్యులనఁగ నిత్య
కైలాస మియ్యవే • గౌరినాథ॥
నీవు లోకస్వరూపివై • నిగడు దండ్రి
చూపు నాకొక్కసారి నీ • రూపు దేవ ॥గీ॥ 16

సీ॥ అరయ బ్రసూనంబు • లందు గంధంబును
జలధిలో బడబాగ్ని • నిలిచినట్లు
కట్టె యందనలంబు • గలిగిన విధమున
నుర్వియందోషధు • లుండినట్లు
పాలలో ఘృతమును • వజ్రంబులోఁ దేజ
మాకసంబున శబ్ద • మమరినట్లు
అంబుదంబు దుద • కంబు గల్గినయట్లు
చెఱకునందునఁ దీపి • గురిసినట్లు॥
గీ॥ పిపీలికమాదిగా • ధాతదాఁక
నిండియుండెడి నీమూర్తి • నేభజింతు॥గీ॥ 17

సీ॥ లోకత్రియంబు న • వీఁకనొప్పెడి శైల
రాజముల్ శల్యాఁబు • లై తనర్చ
గంగా సరస్వతుల్ • గాగలనదులు పె
బ్బదిరెండు నాదులై • పరిధవిల్ల
ధరవేష్టితమును నా • ధారంబునగు జల
రాశి గర్భంబౌచు • రాజిలంగ
కలిత సంధ్యా కాల • ములు వస్త్రములు మేఘ
ములు వాలములు నౌచు • వెలయుచుండ
మించి శతకోటి రవుల ని • ర్జించునట్టి
నీదు ఘనతర సన్మూర్తి • నేభజింతు॥గిరి॥ 18

సీ॥ ఇల పాదములు మహా • బిలము పొక్కిలియునై
నలినాప్తుఁడును శశి • నయనములుగ
దిక్కులు శ్రోత్రముల్ • దివిశిరంబునుగాగ
వహ్ని బింబాబొష్ప • వదనముగను
గాలి ప్రాణముదివా • కసులు బాహువులుఁగ
నిశిదివా నీకము • ల్నిముసములుగ
అంబుజాసనుఁడు గు • హ్యంబు వర్షంబు వీ
ర్యంబుఁ బ్రాచదువులై • యాసనంబుఁ॥
గాగ నొప్పెడి నీమూర్తి • గణుతిసేయ
నట్టివాఁడను నీవు న • న్నాదరించు॥గిరి॥ 19

సీ॥ పాపంబులను జావఁ • దాపంబులను మావ
నోపెడి సద్దివ్య • రూపువాని
నొగిమాయ యను మాయ • మగఁజేయ భవరాశి
నగు హేయములఁ • ద్రోయఁ దగినవాని
తెలివొందఁ దనయందు • వెలియందు జగమందు
గల యంతరమునందు • గలుగువాని
భవతత్త్వ వికార • భవచేష్టలుదుపఁగా
నవలీలతను జేర • దివియువాని
మునిజనోత్తమ వినుతుని • ఘనుని భవుని
నిన్ను భజియింతు నామది • నిశ్చయముగ॥గిరి॥ 20

సీ॥ పాపముల్బాపిన • న్గాపాడకుంటివా
పశుపతి వను పేరు • వమ్ముసుమ్ము
నినుమది పూజించు • వను నేలకుండిన
సర్వజ్ఞుఁడను నది • సాకుసుమ్ము
ఇంకైన దయ నాదు • వంకఁ జూపకయున్న
శంకరుండనుమాట • బొంకుసుమ్ము
ఈతీరు భక్తాళి • లాతి చేసిన యుప
ఖ్యాతి నీకగునని • వ్రాతసుమ్ము॥
పాపములఁ ద్రోసి నావంకఁ • గోపముడిగి
యాపదలఁ బాపి కాపాడి • ప్రోపుఁ జూపు॥గిరి॥ 21

సీ॥ వర్ణాశ్రమాచార • పద్ధతులనువీడి
పెడత్రోవఁ ద్రొక్కి పా • మరజనంబు
బ్రతికినన్నాళ్లును - పశువులై చరియించి
పరవనితలఁ బొందు • పాప జనము
అర్థంబుగొనిమన • స్వర్థ లుద్భవమొందఁ
గూట సాక్ష్యములిచ్చు • కూళజనము
పాపమంచెంచక • భంగు కల్లును చెడు
సారాయి త్రాగుయు • సాధుజనము
వగచుచున్నారు ధాత్రిపై • బహువిధముల
వీర లంధులు నీదారి • గానలేరు ॥గిరి॥ 22

సీ॥ జగముల వెల్గించు • జలజాప్త జలజ వై
రుల నెవ్వఁ డాశల • వెలయఁజేయు
గుణులకు గురువైన • హరి హర బ్రహ్మాది
సురుల కెవ్వఁడు న • ద్గురువయుండు
పంచ భూతాళి నా • డించు మాయను వహి
యించి రూపించునే • సృష్టికర్త
రాజిల్ల భువనముల్ • దేజ విస్ఫూర్తులా
రాజాధి రాజుల • రాజెవండు॥
విగత గుణరూప నామ్ముఁడై • నెగడు నెవఁడు
వాఁడె నీవంచుఁ దెలిసిన • వాఁడు ఘనుఁడు॥గిరి 23

సీ॥ భారమా నీపగ • వారమా మావల్ల
నేరమేమున్నది • నీలకంఠ
చూచు మాదయను గా • పాడుమా నేను నీ
వాఁడను బ్రోవవే • వామదేవ
ధర్మమా నాజన్మ • కర్మమా నీభక్తి
నిర్మలాత్మనిజేయు • నిగమవంద్య
పాపమా నీకింత • కోపమా నామీఁదఁ
జూపవే నీదయ • పాపదాల్ప
మించు లోకాళి నెల్ల ర • క్షించునీకు
నన్నురక్షించుటొక లెక్క • యున్నదయ్య॥గిరి॥ 24

సీ॥ ఒక భక్తుఁడొగివేడ • నకలేశ సతినైన
విడి వాని సుతుఁడవై • పొడమినావు
ఒకనికై సర్వస్వ • మొగివీడి వానిదా
హృదయాంతరఁబునం • దొదిగినావు
ఒకని రక్షింపఁగఁ • బ్రకటానురాగ నే
త్రుండవై యమ రాజు • ద్రోచినావు
ఒకనకై నీవు మే • నక పుత్రితోఁడ నే
తెంచి కోర్కెల నెల్లఁ • దీర్చినావు
భక్తులనుఁబ్రోవ నెక్కుడా • సక్తి నీకు
భక్తినినుఁగొల్వ నెక్కుడా • సక్తినాకు॥గిరి॥ 25

సీ॥ అన్నపూర్ణాదేవి • యతివయై కొల్వ నీ
వాది భిక్షుండవై • వైతివయ్య
అలధనాధిపుఁడు నీ • కాప్తహితుఁడుగాఁగ
బునుక కప్పెర నెట్లు • బూనితయ్య
రజతాచలంబు నీ • రమణీయముగాఁగ
గాటిఁ జేఁడైతివే • కరణి నీవు
గాంగేయ గిరినీదు • కార్ముకంబుగనుండ
బూది నీవెట్టులఁ • బూసితయ్య॥
అయ్య నీచర్య లన్నింటి • నరసిచూడ
కలిమి లేములు నీకు నొ • క్కటిగఁ దోఁచు॥గిరి॥ 26

సీ॥ ఏవరిత్రి ప్రభక్తు • లేపట్ల వసియింతు
రయ్యాటి కైలాస • మనఁగఁ జెల్లు
నీ సమర్చితం • బేనోటఁ బేర్కొను
నతఁడె సచ్చరితాత్ముఁ • డనఁగఁ జెల్లు
నీభక్తులనుమహా • నిష్ఠ సేవించు వా
రిని జన్మసాఫల్యు • లనఁగఁ జెల్లు
నీమూర్తి గన్నుల • నిరతంబు గన్గొను
నతని మహా మహుం • డనఁగఁ జెల్లు
వాఙ్మనంబుల నెల్ల నీ • పాలుజేసి
యవ నివర్తించు బుణ్యు నీ • వనఁగఁ జెల్లు॥గిరి॥ 27

సీ॥ ఒకవంక దేవతా • ప్రకరంబు సేవింపఁ
బ్రమథ గణాదులు • భక్తి గొల్వ
నొకవంక యోర సనకాది • సకలమానులు వేద
శాస్త్రసూత్రంబుల • న్జదువుచుండ
నొకపార్శ్వమున వినా • యక షణ్ముఖాదులు
వేడ్క వింజామర • ల్వీవరుచుండ
నొకపొంతఁ బ్రేమసీ • కొనఁగు సద్భక్తాళి
నోరూర నీకథల్ • నుడువుచుండ
నార్యఁ గూడుచు నందివా • హనము నెక్కి
కోటి జలజాప్త కాంతుల • తోటి రమ్ము ॥గిరి॥ 28

సీ॥ పరగ భ్రూమధ్యమా • ఫాలనేత్రముతోడ
వామాంకమున గౌరి • వనితతోడ
గళమునందునహాలా • హలముతోడనుజటా
జూటమందున గంగ • బోటితోడ
కంధరంబున వెల్గు • కాకోదరముతోడ
మాళి వెలిగెడిసోమ • బాలుతోడ
తార హీరాదుల • స్త్రీలు సొబగుతోడ
శర్వాణి పెండ్లివే • సంబుతోడ
కమలహిత కోటులేకమా • కాంతితోడ
నమితమోద మొప్ప నాకుఁ బ్ర • త్యక్షమగుము॥గిరి॥ 29

సీ॥ అప్రకాశత్వమై • యచలమౌ నీయందు
నరగ దివ్య ప్రకా • శంబుబుట్టె
ఆప్రకాశత్వ మం • దమర శాంబరి మహా
తత్వంబుచే గుణ • త్రియము బుట్టె
వాని కవ్యక్తంబు • వలన భూతములైదు
బుట్టఁ దన్మాత్రిలా • భూతములను
బుట్టి ప్రపంచకం • బును జేయు నీమాయ
మించి నృత్యంబు నా • డించుచూడు
నట్టిమాయను గెల్చు మ • హామహుండె
గాఁచఁగల్గును నీరూపు • కలవ్రుదీర॥గి॥ 30

సీ॥ చెంగ నొక్కొకసారి • శివశివాయన సర్వ
పాప సంఘంబులు • బాసిపోవు
నరె రెండవసారి • యట్లవేడఁగ నెందు
తులలేని పుణ్యంబు • గలుగు నతఁడు
మొక్ష నిత్యబివ్మ • మోదమూర్తాత్ముఁడై
మూఁడవ మాఱన • మోక్షమబ్బు
నట్లు నాల్గవసారి • యతిరిప్తతోనేత
నమలుఁడై నీయందు • నైక్య మొందు
నట్టి నినువీడి యితరుల • కాసపడుట
కాంచనము వీడి యినుము కా • క్షించుటనగ॥గి॥ 31

సీ॥ మూఁడులోకములు నీ • మూలమై నిమఁగొల్వ
కాశియందింత న • త్కారణమేమి
నుతిమించు నడుతెన్నొ • క్షితిగల్గఁ గాదయు
గంగయుం దుంచితా • ఘనతయేమి
అశ్వ గజాది వా • హనము లెన్నియొ గల్గ
నందినెక్కితివల్ల • నాణ్యమేమి
భక్తులెందఱో నిన్నుఁ • బాయక సేవింప
నల్ల మార్కండేయు • నధికమేమి
సర్వసమానకు నీకు ప • క్షంబుగలదె
దేవమమునుబోవ రమ్ము నీ • తోవఁగొమ్ము॥గిరి॥ 32

సీ॥ ఘన జటామకుట సం • ఘటితేందు సౌందర్య
మందాకినీ ద్యుతు • లందు చుండ
వితత మందాకినీ • ద్యుతులనంటగ మహా
భుజగ భూషల కళల్ • బొదలుచుండ
భుజగ భూషలకాంతి • పొలుపార వ్యాపియింపఁ
దనుకాంతి జగమెల్ల • తనరుచుండఁ
దనుకాంతి వ్యాపియించఁ • దగనొప్పునంబరా
ద్వాహనుకాంతి చా • వచ్చుచుండ
వీని మీఱుచు దివిభువి • లోన నిండి
నీయశఃకాంతి మూఁద జ • వేయుచుండు॥గిరి॥ 33

సీ॥ నీమౌళిఘటితమౌ • నెలబాలుఁడే లోక
జనిత తమంబుల • సంహరింప
నీహస్త ఘటితమౌ • సాహిత్య గ్రంధముల్
మదివేల్పు నందియం • బులు హరింప
నీకృపా వీక్షణా • నీకము జ్జెలఁగి లో
కముల కెల్లను శుభం • బమరఁ జేయ
నీదివ్య నామంబు • లే దిక్కుఁ గాంచిన
భక్త మానసములఁ • బరగు నిడఁగ
నక్షమాలను నొకచేత • నవధరించి
నట్టి నీరూపుఁ జూపి నీ • యందఁ జేస్తు॥గిరి॥ 34

సీ॥ నీలసద్వైరాగ్య • నియతి గన్గొని సన
కాది మహానుభ భక్తి • నంజలిడిరి
నీదు సంపూర్ణాత్మ • నిశ్చయంబును గాంచి
బ్రహ్మాదు లాశ్చర్య • భరితు లైరి
నీమనోజ్ఞపు రూపు • నిక్కంపడి గాంచి
మదనుఁడు తనరూపు • వదలినాఁడు
నీవిక్రమ క్రియ • నియతిఁ గన్గొన మృత్యు
దేవిజి తత్వము • దెల్పుచుండ
నీవు భక్తుల కిచ్చెడి • నేర్పుగాంచి
తవి గవిఁ గల్ప భూజంబు • దిగులు జెందెఁగిరి॥ 35

సీ॥ కమనీయ దివ్య వ్యా • ఘ్రపు చర్మ రాజంబు
నంచితాసనము గా • నించి మించి
ఖండితాఖండ ప్ర • చండదీధితినొక్క
బునుక కప్పెరచేతఁ • బూనియుండి
జపమాలఁ ద్రిప్పు హ • స్తంబు మూయఁగనొక్క
యంచితగోము ఖం • బమరఁ దాల్చి
రమ్యరుద్రాక్ష హా • రంబులు గళమున
సర్ప భూషల మధ్యఁ • జక్కఁ బఱచి
యమల చిత్తంబు చిన్మయం • బందు జేర్చి
నట్టి శ్రీదక్షిణామూర్తి • వైతివయ్య ॥గిరి॥ 36

సీ॥ ఆది మధ్యాంత వి • కారాది శూన్యుఁడై
కర్తృభోక్తృత్వము • ల్గాంచు నెవఁడొ
నిత్య నిర్మల దివ్య • సత్య స్వరూపుఁడై
గత నామరూప సం • గతుఁ డెవండొ
తపజప వ్రతములఁ • దలఁపఁ జూడఁగ రాక
బ్రతిదిశ దానమై • పరగు నెవఁడొ
ప్రణవ మంగళ వాద్య • భరిత మోదాత్ముఁడై
బాహ్యమేళనముల • న్బాయుఁ డెవఁడొ
అట్టి పరమేశ్వరుఁడవు ని • న్నభినుతింతు
నామనోవాంఛఁ దీర్చు మ • నాథనాథ ॥గిరి॥ 37

సీ॥ శంభు శంకర పదా • సక్తుడౌ పురుషుండు
నిడుములెన్నిటినైనఁ • గడవవచ్చు
శివ నామమును స్మరిం • చెడువాఁడు సంసార
దీనవార్ధినిఁబడ్డ • దేలఁగలఁడు
భూతేశు పాదముల్ • పూజించు నతఁడు సౌ
భాగ్యంబు విజయంబుఁ • బడయవచ్చు
శితికంఠు సేవచేఁ • జెన్నొందు నతఁడెట్టి
బ్రహ్మహత్యలనైనఁ • బాయవచ్చు
ననుచు వింటిని వేడితి • నయ్య నన్నుఁ
గావఁబూనిన నపకీర్తి • గలుగు నీకు॥గీ॥ 38

సీ॥ సకల దుఃఖంబుల • నమయింపఁగాఁ జాలు
పాపసంఘంబులఁ • బాఱఁదోలు
యణిమాది సిద్ధుల • నడుగక సమకూర్చు
కోటివిద్యలు నను • కూర్చి నేర్పు
భవ దుఃఖ హేయువుం • బాధలఁ బోఁదోలు
మంత్ర తంత్రాదుల • మహిమ గూర్చు
భూఁయు శాధ్యుని • న్భూతివంతునిఁజేయు
బ్రహ్మ వర్చస్సున • పటులఁజేయు
తుదకుఁ గైలాస మనుమహా • పదవిఁ జేర్చు
గాన నీనామ స్మరణకు • గలదె సాటి ॥గీ॥ 39

సీ॥ హీర నీహార్క డిం • డీర కర్పూర మా
త్రిక కుంద యిందు దీ • ధితులకంటె
శుద్ధమై సత్యమై • యుద్ధ పరిపూర్ణమై
యోగీశ సేవ్యమై • యొప్పుచుండు
పుట్టింపఁ బోషింపఁ • గిట్టింప నలయింపఁ
బ్రాణి కోటికి యది • స్థానమైన
భవ్యమై దివ్యమై • సవ్యమౌ రుచినొప్పి
వరసుధా మధురంబు • వలెఁ జెలఁగు

జాలు కాంతియు రూపంబు • శక్తి నామ
సమితి గల్గిన నిన్ను నే • సంస్మరింతు॥గిరి॥ 40

సీ॥ జగతి సుకర్మ్యఁ దార్క్య • జన్మ మెత్తి రాది
తులలేని మాయలఁ • గలఁగి పోయి
బాల్య కౌమారాది • పరిణామ మొందుచు
కర్మ సంసార చ • క్రమునఁ దగిలి
ఆలు బిడ్డలకునై • ఛాల దుష్కృత్యముల్
జేసి పాపాత్ముఁడై • చెలఁగి ధాత్రి
పారిద్ధుఁ బోవకయున్నఁ • బొరుగిండ్లు దిరుగుచుఁ
గలనైన నిను మది • గాంచలేక

చెడుచు నున్నాఁ డధోగతి • పడుట గాక
ఏదయా లోకమున గాని • లేదు ముక్తి ॥గి॥ 41

శ్రీ సకలేశ్వర శతకము.

సీ॥ కాలాహి నెవఁడైనఁ • గట్టునే ముంజేత ॥ ౧
ఘనమైన రతనంపుఁ • గంకణముగ
నేత్రంబుగాఁగ వ • హ్నిని నెవ్వఁడు ధరించు
ధైర్య సంకలితుఁడై • ధాత్రిలోన
హాలాహలముఁ బట్టి • యవలీల నెవఁడైన
నోగిరంబుగఁ దిన • నోపఁ గలఁడె
రహి వియద్గంగా త • రంగాళి నెవఁడైన
ఘన జటస్థిగ సేయఁ • గాఁగలండె
ఇట్టి శక్తియు గలవు నే • నెన్న గలనె
నిన్ను దేవాది దేవ • యెన్నవలయు ॥౧౧॥ 42

సీ॥ ఎన్ని దినాలు ని • న్నున్నతు ల్గావించి
నీమౌళి నెప్పి వె • న్నెలలఁ దేఁడు
ఎన్ని వర్షములు ని • న్నేర్పడఁ బూజించి
నీ జటాస్థలి గంగ • నిల్వ నేర్చె
ఎన్ని హాయనములు • నిన్నర్థి మెప్పించి
యర్థాంగి యయ్యె నీ • కన్నపూర్ణ
ఎన్నాళ్లు నీదయ • కీక్షించి యానంది
దన మూఁపుపై నిన్ను • దాల్చుచుండె
నభవ వీరి సహస్రాంశ • మైనఁగాని
గాను నామది వసియింపఁ • గాఁ దలంతు ॥౧౨॥ 43

సీ॥ బహువిధ కుసుమన • త్ఫలములతో నొప్పి
రమణీయములగు నా • రామములను
బహు మణిస్థగితసో • పాన సంకలిత సుం
దర పర్వత పరిఖా • తత్తులయందు
అంబర చుంబితం • బై శరచ్ఛ్రీ సుధా
కరుఁ బోలు శైల ని • ఖరములందు
నతులితంబౌచు దే • వతలు చరించెడి
మన తరంబైన శ్రీ • గాటకములల
నీ లసత్పాద పద్మము • లెన్ని మ్రొక్కఁ దాల్పఁ
జేసెఁ బుణ్యంబుఁ జాల • లౌన నగము॥గీ॥ 44

సీ॥ వసుధపై నీవైభ • వంబుఁ జూడని కన్ను
లుండిన నేమి లే • కున్న నేమి
అనువైన నీనామ • మును వచింపని జిహ్వ
యుండిన నేమి లే • కున్న నేమి
స్థిరమైన నీపూజఁ • జేయనేరని చేతు
లుండిన నేమి లే • కున్న నేమి
నినుఁ జూర్చి నడువంగ • నేరని పాదంబు
లుండిన నేమి లే • కున్న నేమి
యవని నీపూజ సేయని • యవయవ బు
లెన్ని యుండిన నేమి లే • కున్న నేమి ॥గీ॥ 45

శ్రీ నగరేశ్వర శతకము.

సీ॥ భారమా నను బ్రోవ • నేరమా నిను వేడ
గౌరీ మనశ్శోర • కాలకంఠ
పాపమా నన్నేల • లోపమా నాయందు
నాపదోద్ధారక • యమరవినుత
ఎంతైన దయరాదు • పంతమా మాపైని
యంతకాంతక ప్రీత • యాగ్ని నేత్ర
వేదరాశీవృందు • జాడఁ జూపర చంద్ర
చూడా మహేశ్వర • సుందరాంగ
సుజన నుతిపాత్ర శంకర • శుభ చరిత్ర
భక్తవన జైత్ర నను బ్రోవఁ • బాడి సుమ్ము ॥౮౦॥46

సీ॥ ఘోరా టవులలోనఁ • జేరి నుగ్ర తపస్వి
నై యుండఁ జాలనో • యయ్య నేను
ఆఁకలి బిగఁబట్టి • యాయాసమున సోలి
యుపవాసములఁ జేసి • యోపలేను
పళ్యములనుఁ బట్టి • బంగారమునుఁ బెట్టి
చెలఁగు యజ్ఞాదులే • సేయలేను
క్రోధాదులనుఁ బాపి • గాఢ పద్మస్థితిచే
వరమౌని తనమున • వఱలలేను
దాన ధర్మంబుసేయ నా • తరముగాదు
గాని వర్ణ్య నీకు మ్రొక్కె • దగను నేత్ర ॥౮౧॥47

సీ॥ ధవళ వస్త్రంబులఁ • దాల్చి చెన్నొందక
యిభ చర్మమును దాల్చి • యొసఁగితేల
ఘన చందనాది స • ద్గంధాదు లలఁదక
భస్మంబు మెయిఁబూసి • పరగితేల
తరళ ముక్తాహార • తతులను దాల్పక
కాకోదరముఁ దాల్చి • క్రాలితేల
రమ్య సౌధాంతర • రాజిలో నుండక
యొక గట్టు పైకెక్కి • యుండనేల
అంబరవిలేపమణిహార • హర్మ్య చయము
భక్తులకు నిచ్చి నీవిట్లు • పరగినావు ॥గిరి॥ 48

సీ॥ లోక వాసనలఁ గ • ల్లోలమైయున్న నా
బుద్ధిని న్దలఁచెడిఁ • శాంతఁ బోదు
గండ్రవల్కులమ బ • ల్కంగఁ బూనిన నాదు
జిహ్వ నీకథనంబు • సేయఁబోదు
సౌఖ్య హీనపు వస్తు • చయము గాంచెడి నాదు
నేత్రము ల్నినుఁగాంచ • నేరవెపుడు
చెడ్డ మాటలు విన • నొడ్డు నాచెవులు నీ
మించు సత్కథ లాల • కించఁబోవు
ఏమి సేయుదు నేమన్న • నేమి ఫలము
వీని నీదారి త్రిప్పెడి • విధము సేయు ॥గిరి॥ 49

సీ॥ వీఁడు దుష్టుఁడటంచు • వీడఁగాఁ జెల్లదు
నను బ్రోచు నట్టి పా • వనుఁ డెవండు
వీఁడశౌచుఁడని • విడనాడఁగా రాదు
నను నాదరింపంగ • నాథుఁ డెవఁడు
వీఁ డధర్ముఁడని • విడచి వేయఁగవద్దు
నను దయ నేలు ధ • న్యాత్ముఁ డెవఁడు
వీఁడు దుర్గుణుఁడని • వేఱు చూడఁగ రాదు
నను గృపఁ జూచెడి • ఘనుఁ డెవండు
దేవ నిను నమ్మినాఁడ నా • దిక్కు నీవు
పాలనో నీటనో ముంచి • యేలుమయ్య ॥గీ॥ 50

సీ॥ రహి నిస్కాందాదిపు • రాణముల్ చదువంగఁ
గుతుక మెక్కువ యుండుఁ • గొందఱకును
నిగమాగమాదుల • నిరతంబు చదువనా
నందమై యొప్పును • గొందఱకును
భజన తత్పరులౌచు • భక్తిచే సేవింపఁ
గోర్కె యుండును మఱి • కొందఱకును
జపతపాదులు వేడ్క • సల్పి నిన్మెప్పించు
తొందర మదినుండుఁ • గొందఱకును
ఇట్టు లెందఱో గలరు నీ • యిష్టులందు
నేను గొఱగాని వాఁడన • నేలుమభవ ॥గీ॥ 51

సీ॥ కోపవిస్ఫూర్తి నీ • కనుగల్గ నీరేడు
భువనసంచయములు • బుగ్గిగావె
కన్నెత్తివాటిన • ఘనకులశైలముల్
గుప్పలై ధాత్రిపైఁ • గూలిపోవె
హంకారమున నిల్చి • యట్టహాసము సేయ
గ్రహగోళములు దెగి • రాలకున్న
వెచ్చనినిట్టూర్పు • వెలిఁబుచ్చ వారాశు
లేకునునొకమాటె • యింకిపోవె
కోరి నీతోడి పగవట్టు • కొనెడి దుష్ట
మానసులు రూపహీనులై • మ్రగ్గిపోరె ॥గిరి॥ 62

సీ॥ ఖర్జూర దాక్షాది • ఘనవస్తుసంచయ
మందుమా యీతీపి • యందుఁగలదె
మధు శర్కరాదుల • మాధుర్యమానని
యందుమా యీతీపి • యందుఁగలదె
పనస జంబురసాల • ఫల రసముల బలీ
యందుమా యీతీపి • యందుఁగలదె
అమృత రసంబని • యాశతోడుతఁ బల్కు
చుందుమా యీతీపి • యందుఁగలదె
యిద్ది యపురూపమిది దివ్య • మిదియ తేదిరి
యంబు రుచులకు రుచినీకు • భాష్యజపము ॥గిరి॥ 63

సీ॥ సందూరు క్షేత్రమ ♦ ఖండమై నీయున్కి-
వారణాసతి యగుచు ♦ వసుధ వెలయ
తుంగ భద్రానది ♦ పొంగారుచునుఁ దూర్పు
నను వియద్గంగయై ♦ గనుపడంగ
వేద వేదాంగ సం ♦ వేత్తలౌ బ్రాహ్మణో
త్తములు మునీంద్రులై ♦ దనరుచూడ
జగతిబూజ్యంబైన ♦ నకలేశ లింగంబు
విశ్వనాథుండౌచు ♦ వేడ్కనొప్ప
భక్తవరులను రక్షింప ♦ యుక్తమతిని
వెలసితివి గాక నీకన్న ♦ వేల్పుగలఁడె ॥సీ॥ 54

సీ॥ అమరు సద్భక్తిచే ♦ నైన మహాభీతి,
నైన దీనతచేత ♦ నైనఁగాని
యతికోప భరమున ♦ నైనఁదాప భరత
నైన హీనతచేత ♦ నైనఁగాని
యాయువారము కొఱ ♦ కైనధీహీనత
నైన ధోరణిఁ దప్పి ♦ యైనఁగాని
యతివతోఁ గలహించి ♦ యైనఁ గూటికి లేక
యైన నేమిటఁ దోఁచ ♦ కైనఁగాని
మెట్టులైనను నీనామ ♦ మెట్టినోట
నైనఁబల్కనఁజాలు పు ♦ ణ్యాత్ముఁడగును॥సీ॥ 55

సీ॥ పన్నీరు బుడ్లు నీ • కున్నవే శంకరా
యున్నను సరియె లే • కున్నఁ జెప్పు
చక్కని వస్త్ర సం • చయము నీకున్నదే
యున్నను సరియె లే • కున్నఁ జెప్పు
తరళ ముక్తాహార • తతులు నీకున్న వే
యున్నను సరియె లే • కున్నఁ జెప్పు
ఘనరత్న మకుట సం • గతియు నీకున్నదే
యున్నను సరియె లే • కున్నఁ జెప్పు
నీకు లేకున్న నాకెట్లు • నిద్రపట్టుఁ
దెల్పు మెచటైన యాచించి • తెచ్చి యిత్తు॥గీ॥ 56

సీ॥ ఒక భార్య గడుసు వే • ఱొక భార్య ముదిది నీ
కొడుకు చూడఁగఁ బెద్ద • కడుపువాఁడు
ఆమునీ రోగిరం • బాఁబోతు తత్తడి
తలపుర్రెయే నీకుఁ • దగిన పాత్ర
కాకోదరమె దండ • కాడు పువ్వుల పాన్పు
కనటు చర్మము నీదు • కట్టుబట్ట
నీ నివాసము కొండ • నింగి నీకేశంబు
బిచ్చమెత్తుటయునఁ • బ్రియ పథంబు
ఇట్టి నీచర్యలను గాంచ • నేహ్య మొదవుఁ
గాని యాశ్చర్య మొదవులో • కముల నేల॥గీ॥ 57

సీ॥ దివ్యోదకంబుల • దిగనాడి మృగతృష్ణ
నమితికి హస్తము • ల్సాచినట్లు
కాంచనంబబ్బినఁ • గాదని పంచలో
హాములఁ గైకొనుటకై • యరిగినట్లు
పన్నీరు గంధలే • పనమును మాని హే
రండ తైలము మెయి • రాచినట్లు
కలకండ వలదని • కాంక్షించి పటికెను
దెచ్చి యోహాహోయని • మెచ్చునట్లు
అగును నినువీడి యితరుల • కానపడుట
నీవె సర్వ ప్రపంచంబు • నిశ్చయముగ ॥గిరి॥ ౬౮

సీ॥ మామ చూడఁగ బండ • మహిషి చూడఁగఁజండి
హితుఁడు మాయా సమ • న్వితుడునీకు
తలపై నిశాటుండు • తత్తడి పోటరి
పొత్తు భూతగణంబు • పొదలు నీకు
కాపు కాట్లాతఁడు • కడుపువాడు సుతుఁడు
నిప్పు గ్రక్కెడి దృక్కు • సగము నీకు
ముంజేవినవుగాఁడు • పురుఁడు వేనళ్ళవాఁడు
సారథి యొకవేద • ఐదుఁడు నీకు
ఇట్టి వారెల్లనిఁ జేరి • యొనక మొసఁగ
భక్తులను జేరనిత్తురే • భవ విదూర ॥గిరి॥ ౬౯

సీ॥ కైలాస గిరికేఁ ♦ గదలి పోవలెనంటు
రాను బోనచటికి ♦ రైలు లేదు
అర్జంటుగావార్త ♦ నైనఁ బంపుదమన్నఁ
గాని యటకు టెలి ♦ గ్రాఫు లేదు
దరఖాస్తునైన నీ ♦ దయకుఁ జేసెదమన్న
ఫారమెచ్చట లభ్య ♦ పడగఁ లేదు
కష్టసుఖంబులు ♦ గలసి చెప్పెదమన్న
నిచ్చోట క్యాంపని ♦ తెలుపఁగరాదు
ఏమిసేయుదు నిన్గాంచు ♦ నిచ్చ బోదు
కంటికిని గూర్కురాదు ము ♦ క్కంటి వినుము॥గిరి॥ 60

సీ॥ పది రూప్యములకేయి ♦ బానిసత్వముఁ జేయు
జడుఁడు సైకిలు నెక్కి ♦ మిడిసి పడును
అధమాధమునకింత ♦ యధికార మబ్బిన
సుజనుల బాధింపఁ ♦ జొరవఁజేయు
చెడి బ్రతికినవాని ♦ చేతిలో శతరూప్య
ములు గల్గ వతఁడు తి ♦ ములు కణించు
పది యక్కరముల సం ♦ పర్క మందినహీన
కులుఁడు బ్రహ్మద్వేష ♦ కుండు నగును
ఏమి చెప్పుదు కలికాల ♦ మిది నిజంబు
నిన్ను భజియించువార లెం ♦ దున్న వారో॥గిరి॥ 61

సీ॥ గంటకొక్కక వెయ్యి • గాఁగ బద్యంబుల
ఘనముగాఁ జెప్పెద • మనెడివారు
రాజాధి రాజులు • రహిమెచ్చ నవధాన
మును జల్పినారమే • మనెడివారు
తర్కమీమాంస వే • దములు శాస్త్రంబులు
పడ నేర్చినామని • పలుకువారు
బ్రహ్మ రహస్యముల్ • పరగఁ జెప్పెదమంచు
పొంచి కొండఱి మోస • పుచ్చువారు
కలదు కృతిమదంభముల్ • పలుకువారు
వారి పాత్రులు నాకు నీ • భజన దక్క ॥గీ॥ 62

సీ॥ ఏనాటికైన నా • యెకట నీదగు మహా
రూపంబుఁ గాంతు నా • పాప హాని
గాంచి సద్భక్తితో • నంచితోక్తుల నీదు
స్తుతుల నొనర్తు నా • సుజన పాల
స్తుతుల నొనర్చి నీ • సురుచి రాంఘ్రిఁ గోర్కె
దీఱఁ బూజింతునా • దివ్య వినుత
పూజించి నీదయా • పూర్ణత్వమున శుచి
త్వము నొంది యుందునా • దానవోప
అట్లు శుచినొంది దేవాళి • కందరాని
యట్టి సాయుజ్య లక్ష్మిఁ జే • పట్టగలనె ॥గీ॥ 63

సీ॥ పంచ కావ్యాదుల • స్పృశియింపఁగాలేదు
సత్ప్రబంధంబులఁ • జదువలేదు
అర్థ శాస్త్రాదుల • నభ్యసింపఁగలేదు
వేదార్థములవల్లె • వేయలేదు
వేదాంత శాస్త్రిపు • విధమెట్టిదో రాదు
స్వర శాస్త్రపఠనంబు • సలుపలేదు
యతిలక్షణాదిని • యతిని జూడఁగలేదు
బుద్ధి సంస్కారంబుఁ • బొందలేదు
గాని నీపదభక్తియా • గ్రంథరచన
కై సహాయతఁ జేసెనో • కైక నాథ॥గిరి॥ 64

సీ॥ ఇనకోటి నిభతేజ • మెసఁగు నీముఖ బింబ
మందు పాల్గొని మించు • నార్యగలుగ
మంగళ ప్రదదివ్య • మణిభాన మగునీదు
గిరి వసించిన యతు • వరుఁడు గలుఁగ
మేటి తపంబున • మెప్పించి శస్త్రాస్త్ర
తతిఁగొన్న గాధినం • దనుఁడు గలుగ
భరత శాస్త్రంబునఁ • బరఁగ నిన్మెప్పించి
బంటుగా నినుగొన్న • బాణుఁడుండ
నిట్టివారు నీకెందఱో • యెసఁగుచుండ
నేను నీకేమి లెక్కయ • హీన భగణ ॥గిరి॥ 65

శ్రీ సకలేశ్వర శతకము.

సీ॥ సకలుఁడై ధరఁబిపీ ♦ లికాదిగాఁగల్గు
బ్రహ్మాండమంతయుఁ ♦ బర్వెనెవఁడు
ఎవఁడుమూర్తిత్రయం ♦ బెసఁగలోకాళికి
జననపోషణముల ♦ జరపుచుండు
ధ్యానయోగాదిసా ♦ ధనములవేత్తలే
దివ్యునెల్లప్పుడుం ♦ దెంపుచుందురి
భక్తులన్నను బహిః ♦ ప్రాణమట్టులుచూచి
వారికోర్కెలఁదీర్చు ♦ వాఁడెవండు
ఎవఁడు నామక్రియారూప ♦ హీనుఁడట్టి
సర్వసాక్షిని నిన్ను నే ♦ సంస్మరింతు ॥గి॥ 66

సీ॥ ఆకాశవీథిపై ♦ నద్భుతంబుగనొప్పు
నుడుగణరాజినె ♦ వ్వఁడుసృజించెఁ
గోట్లసంఖ్యకు మీఱి ♦ కొమరొప్పునీభూత
జాలమెవ్వఁడుచేసి ♦ సాఁగఁజేసె
రంగదుత్తుంగత ♦ రంగసంగతమైన
వారాశి నెవ్వఁడు ♦ వఱలఁజేసె
నిచ్చమాత్రంబులో ♦ నీరేడు జగముల
సృష్టించి యెవఁడు వ ♦ ర్తింపఁజేసె
ట్టి నీశక్తి వర్ణింప ♦ నెవని యగును
ఈవె కాలస్వరూపమై ♦ యొసఁగుదువఁట ॥గి॥ 67

సీ॥ బర్హిర్ముఖాది స • ద్భక్త సేవితశర్వ
శర్వాణి చిత్తత • స్కరవిదర్ప
దర్పకో జ్జృంభణా • దత్యనాశక నేత్ర
నేత్రి వైశ్వానర • నిర్మలాంగ
అంగజ జనకన • మంచితో జ్వలబాణ
బాణ సంసేవ్యక • పాలభూష
భూషణాంగీకృత • భుజగ రాజవిరాజ
రాజశేఖర కృపా • రంభ చిత్త
చిత్తస్థిత సద్భక్త • క్షేమకలిత
కలిత సద్భక్త పరిపాల • ఖలవిఫాల ॥౬౮॥ 68

సీ॥ నక్షత్ర గణముల • నడుమను రంజిల్లి
పెంపొందు హిమకరు • బింబమట్లు
పల్లవ పంక్తిలో • పలు విరాజిల్లెడి
లలిత రసాల ఫ • లంబురీతిఁ
బలు తీరులగు ఖగ • కులములో వాసిని
గాంచిన సొబగురా • యంచపగిఁది
మృగ సంచయంబులో • దగనొప్పు భూరిప
రాక్రమాన్విత మృగ • రాజుకరణి
నవవిఁ బురుషుల గాంధి మ • హాత్ము నట్లు
దేవతలయందు శ్రేష్ఠుండ • వీవె దేవ ॥౬౯॥ 69

సీ॥ సనకాది వందిత • సాధు సంసేవిత
విగత రావణ గర్వ • వినుతపాద
పాద సంఘట్టి తా • భేద లోకత్రయ
త్రిపుర సంహార వి • రించి కూర్మ
కూర్మ రాక్షస నాశ • నారంభ నుతపగ
పదనాశ దుష్ట సం • పద కదంబ
కాదంబి నీవనా • గారవాస ప్రియ
ప్రియ సుధాకర ఖండ • నయ కలాప
ఆపదోద్ధారకా వివి • ధార్థిలోక
లోక బాంధవ కైలాస • లోకవాస ॥౬౨॥ 70

సీ॥ దివ్యమంగళగాత్ర • దేవర్షి తిప్రియ
ప్రియవియద్గంగ యు • పేంద్ర బాణ
బాణ దైత్యేంద్ర వి • పక్షశిక్షణ
క్షణమే సకాత్మ జే • క్షణప్రసన్న
సన్నద్ధశూల ప్ర • శస్త సాధన సంగ
సంగ విధ్వంస సా • రంగ హా ణ
రణలక్ష్మి ముఖ పద్మ • రంజిత భాస్కర
కరజప రుద్రాక్ష • కలిత దివ్య
దివ్యముని గణసేవిత • దేవదేవ
దేవతా నీకరక్ష స్వ • భావచారు ॥౬౩॥ 71

సీ॥ పృథ్వి సంబంధ మిా • విషపూరితవుఁ దిత్తి
యసువులు చెల్లిన • నవనిఁ జేరు
వాయు సంబంధమా • ప్రాణమిా తిత్తినిఁ
బాసిన గాలి లో • పలనె గలియు
అరయ నప్పంబంధ • మగు ద్రవంబెల్లను
ద్రవమందె చేరు సం • త్యంబునందు
ఆకాశ తేజంబు • లప్పుడ గగనాగ్ని
భూత ద్వయంబునఁ • బోయిచేరుఁ
గాని యాత్మ స్వరూపంబు • నైన నీదు
తేజ మొందును బోదుసీ • తెరువుఁ జేరు ॥౭౨॥ 72

సీ॥ అహారమును దక్కి • యాయాసమున స్రుక్కి
దేహ పటుత్వంబు • తిరుగు వడఁగ
మెయితోలు జీఱొంద • మెదడు క్షీణతఁ జెందఁ
దల కంపమునుఁ జెందఁ • దలఁపు లుడుగఁ
జేత దండముఁ బట్టి • చేరి సూనులఁ దిట్టి
యూసు నొందఁగ రుజ • లేపుమిాఱ
మాంద్యంబు మతిఁ గప్ప • మాటఁ ధోరణిఁ దప్ప
గ్రామంబు పొమ్మనఁ • గాడు పిల్వ
సమయ మే టెంచ నిన్ను నే • సంస్మరింపఁ
గలుగుదునొ లేదొ యిపుడె నిన్ • దలఁతు భక్తి ॥౭౩॥ 73

సీ॥ దుష్టరాక్షస కోటిఁ • దునుమాడు ఖడ్గంబు
మహితమౌ నీనామ • మంత్రజపము
దారిద్ర్య భరపీడి • తస్వరూపము మాప
నిర్జర భూజమౌ • నీదు సేవ
అహిత కోటుల ధాత్రి • నణఁచి విజృంభించఁ
గులిశంబు నీదు స • ద్గోష్ఠి దేవ
పాపంబు మాన్ప స • త్పథమందగాఁ జేయఁ
దగుసొజ్జ యగును నీ • దగు విచార
మరయ రోగాదులకును ది • వ్యౌషధంబు
గాదె నీయర్చనముకన్న • నేది మిన్న ॥౭౪॥ 74

సీ॥ పరఁగ నీరజమై యు • త్పత్తికి మూలమై
నీరజోద్భవుఁ డన • నెగడుచుండె
నెలమి నీసాత్త్వికం • బే రక్షకంబయి
వైకుంఠుఁ డన ధాత్రి • వాసిఁగాంచె
నరగనీ తమసంబె • సంహారకంబౌచు
రుద్రమూర్తి యనంగ • రూఢికెక్కె
నెంచనీ గుణకూట • మే ఫలప్రదమౌచు
శక్తి సత్త్వంబనఁ • జాలుచుండె
జగతిఁ గన్నట్టు నీసృష్టి • జాలమెల్ల
నీదు సంకల్పమున గాని • లేదిగలదు ॥౭౫॥ 75

సీ॥ మణిసౌధములు చారు • వనములు గలిగి రు
ప్పారు కైలాసంబు • నందుఁజేరి
గౌరి మానసదివ్య • సారస విగళిత
మకరంద పానంబు • మరఁగి మరఁగి
కల్ప వైభూర్య ను • రకత మండితుఁ డైన
యక్షేశ్వరుని స్నేహ • మభిలషించి
సన్నుత జ్ఞాన సం • పన్న యోగాత్ముఁ తా
ముని జన సేవ్యఁ డై • కానఁగ నేర్చి
చిత్తజ ధ్వంసనము వీడఁ • జెల్లునయ్య
దిక్కు నీవంచుమది నెంచి • తిని మహాత్మ ॥గి॥ 76

సీ॥ దర్ప మోహ క్రోధ • దంభలోభ ద్వేష
కామాదులే జల • గ్రాహములుగ
ధాత్రిని ధనపుత్ర • దారేషణాదుల
హంకారమును దరం • గాదు లుగను
ధర్మంబు శుచిసత్య • దాన సత్సంగత్వ
రాజియే యందలి • రత్నములుగ
యజ్ఞ స్వరూపివై • యఖిల గర్భస్థ సం
కలితుండ వగు నీవ • గట్టుగాఁగ
నొప్పు సంసార సాగరం • బొగిఁగలంప
నీవ తరియింపఁ జేయఁగా • నేర్తు వభవ ॥గి॥ 77

సీ॥ అనిలాపూరితభ స్త్రి • యైనసీ తనువున
కంత్యకాల ప్రాప్తి • యైన యపుడు
యమదూతలు మహా భ • యంకరముగఁ గాల
పాశ సాధనములఁ • బట్టిలాగఁ
గాయంబు విడలేక • కరము వేదనఁబొందఁ
దుదకు యాతని జీవ • పదముఁదీసి
తెచ్చినఁ గని కాలుఁ • డిచ్చతోఁ దుతవాని
పాప పుణ్యంబుల • ఫక్కి నెఱిఁగి
బహు విధంబుల హింసించి • బాధపెట్టుఁ
గాని నిను గొల్చువారికి • గలవె వెతలు ॥గిరి॥ 78

సీ॥ నీసత్కథల్విన • నాసగల్గుటయును
నట్టి స్తన్యంబాను • నట్లుచేసి
భద్రాక్ష రుద్రాక్ష • భస్మాదులను దోమ
కలుషాహులకు రక్ష • గాఁగఁజేసి
భవదీయ సద్భక్తి • భావనా శయ్యపైఁ
బదిలంబుగాఁ బ్రేమఁ • బండఁబెట్టి
నీమహాభక్తుల • నిత్యసేవ యనెడు
డోలలోఁ బోధను • జోలపాడి
మెపుడు దర్శన కౌతుకం • బెసఁగ నిచ్చి
భక్త శిశువుల రక్షింపఁ • బరఁగి నావు ॥గిరి॥ 79

సీ॥ పరమేశ నీ మహా • భక్తుఁ డీతం డన్న
తమనుండు పాఱఁడే • చాలభీతి
సమర కోటులు భూమ • ణాళి నారతి నిచ్చి
దయకుఁ బాగుల్లు గాఁగఁ • దలఁపఁబోరె
ముక్తి కాంతామణి • ముదముతో నవ్వాని
కేలుఁ గైకొని మెచ్చుఁ • జాలకున్న
తాప పోత్తములు సం • తస భరితాత్ములై
బ్రహ్మ రథంబును • బట్టరారె
భవసుదార మహా భక్తి • భరితు నకును
చేటు లేదు మహాత్ముఁడు • సిద్ధుఁడతఁడు ॥గీ॥ 80

సీ॥ అల హేమ మణి సిరా • యములు గల్గిన వాడు
గజవాజి గోవులు • గల్గువారు
వదనంబు చెన్నొంద • వాణి శాశర మాచు
విద్య పరి పూర్ణులై • వెల్గువారు
తనువు బంగరు చాయఁ • దగ మోము శశిఁబోల
నేత్ర పద్మంబుల • నెగడు వారు
అనుకూల దాంపత్య • మును సుతుల్ చుట్టలు
గల్గి విస్తృత కీర్తిఁ • గనిన వారు
పూర్వ భవమున నెంతేని • పూజ నీకుఁ
జేసి మెప్పించ నీరీతిఁ • జెలఁగి నారు ॥గీ॥ 81

సీ॥ దీనుల పాలిటి • కేవుండ వగు దీవు
దనలేని దీన మా • నవుఁడ నేను
నీవు ధీరత నొప్పు • నేతవై యున్నావు
పాపపు బుద్ధియు లేని • వాఁడ నేను
లోకాళి గర్భంబు • లోన నిల్పితి వీవు
లోకంబులో నుంటి • నీక నేను
మాయ రూపము మాయఁ • జేయ జాలెద వీవు
మాయా సమావృత దు • ర్మతిని నేను
గాన నీకును నాకును • గలదు బాంధ
వంబున న్నన్ను రక్షింపఁ • బాడి నీకు ॥గిరి॥ 82

సీ॥ భక్తు మార్కండేయ • వసుఁ బ్రోవఁగా యమ
ధర్మరాజును ద్రొమ్ముఁ • దన్ని నపుడు
నీర జాక్షుని మోహి • నీ స్వరూపముఁ గాంచి
యతి మోహమున వెంట • నంగి నపుడు
శైలానగిరిఁ బక్తి • కరుఁ డెత్తఁగ వాని
దుడుకెల్ల నేలంటఁ • ద్రొక్కి నపుడు
దారుకా వనమందుఁ • దపసుల చిత్తముల్
దెలియ ఛాందసు రీతిఁ • దిరిగి నపుడు
భవదమల పాద కమలము • ల్వాడె నేమొ
ప్రకట మన్మనశ్చిత్త పా • దుకలఁ జేయ్పు ॥గిరి॥ 83

సీ॥ మనసు నీ ధ్యానంబు • మఱఁగి ముదంబందఁ
గనులు నీ రూపంబుఁ • గాంచి మించఁ
గరయుగ్మమును నీదు • ఘన పూజనము సేయఁ
జరణముల్ నీపుండు • దరికిఁ జేర
శ్రోత్రముల్ ప్రేమనీ • శుభ చరిత్రము విన
నేత్రంబు లాసక్తి • నిన్నుఁ గాంచఁ
దలనీదు మనపద • స్థలిఁ జేరి మ్రొక్కంగఁ
బలుకు లెప్పుడు నీ స్త • వంబు నలుపఁ
జేసి తేనియుఁ జాలునా • జీవితంబు
ధన్య మగునట్లు సేయుము • దయ దలిర్ప ॥గి॥ 84

సీ॥ జగములఁ బ్రోవనీ • సాటి లేరనుటకు
హాలా హలము మ్రింగు • టగును సాక్షి
దుష్ట శిక్షణ మొన • ర్తువు నీవ యనుటకుఁ
ద్రిపుర సంహారంబె • విపులసాక్షి
భక్తులఁ గాచుట • పరఁగు నీకనుటకు
బాణు గేహంపుఁ గా • వలియె సాక్షి
శిష్ట రక్షణ మెప్డు • చెల్లు నీ కనుటకు
ముని సుతుఁ బ్రోచుటే • మొదటి సాక్షి
సాక్షులకు లోటు కలదె? యీ • శ్వరుఁడ వీవు
నీవు భక్తాళిఁ బ్రోచుటే • నిశ్చయంబు ॥గిరి॥ 85

శ్రీ గిరీశ్వర శతకము.

సీ॥ రాజ రాజార్చిత • రాజావతంస సు
రాజీవ హితకోటి • రమ్యతేజ
రాజ తోల్లాస క • ర్వాణీశ శంకర
రజత గిరినివాస • ప్రణుత చరిత
లంగ దుత్తుంగ సా • రంగ సంహరణ శు
భాంగ బ్రహ్మార్చిత • సంగ రహిత
మంగళ దాయక • గంగా మనోహర
గాంగేయ గిరిచాప • కామభంగ
ముని జనోత్కృష్ట మానస • వనధి చంద్ర
లలిత కాత్యాయనీ చిత్త • నళిన హేళి ॥గిరి॥ 86

సీ॥ మెప్పించి శివమున • మేఘు నాకర్షించి
పుడిసెడు జలమిడ • నడిగినట్లు
కష్టించి నిర్జర • గవిఁ జేరి గుమ్మడు
క్షీర మిమ్మని వేడ్కఁ • గోరినట్లు
ఘనత రత్నాచలా • గ్రముఁ జేరి బంగార
మును నొక్క చిన్న మి • మ్మనిన యట్లు
వర శాఖిమను గల్ప • తరు శాఖలనుఁ జేరి
వెనఁ గసుగాయకై • వెదకినట్లు
నిన్నుఁ దుచ్ఛంపు సుఖముల • నేను గోర
నీదు సన్నిధి నాకిమ్ము • నీలకంఠ ॥గిరి॥ 87

సీ॥ శ్వసన ప్రియుండు బి • సరుహ ప్రియుండును
నయనమై పుష్పమై • న నౌ మొదవ
నంబు జావనుండు నా • యంబు జాత్యుండును
నూత్నుండు బాణమై • పొంపు మీఱ
గంగా మహా ఝరి • గాంగేయు గిరియును
దరుణియుఁ జాపమై • దనరు చుండ
కాకోదరా భీల • కాల కూటంబులు
కంకణ భోజ్యము • ల్గాఁ జెలంగఁ
గులుకు చున్నాఁడ వొకచోటఁ • గూడుచుండి
భక్తులనుఁబ్రోచి కృష్ణులఁ • బాఱఁద్రోలి ॥నగ॥ 88

సీ॥ కాలు లేమైన ని • న్గాంచి మ్రొక్కటినా
యగ్ర మే మైన ని • న్నడిగి నాన
గాన మిమ్మిచ్చు ని • న్నాసించు మఁటినా
గుడ్డి రిమ్ము చు ని • న్గోరి నాన
భూము లేమైన • న్వొసఁగి మ్మటినా
చాల భూపులకుఁ జే • చాచి నాన
మించు సౌధములఁ గ • ట్టించి యిమ్మఁటినా
యధికార మిమ్మని • యడిగి నాన
నిన్ను గోరిక మోక్ష మీ • చిన్ని కోర్కె
దీర్పఁ జాలవె దేవ యీ • దీన చరిత ॥నగ॥ 89

సీ॥ పలతెంబు లోకవా • సనల నొప్పెడి నాదు
చిత్తంబు నీదరిఁ • జేరదయ్యె
బహు దివ్య రుచుల సం • పర్క మందిన జిహ్వ
నీనామ మును బల్క • నేరదయ్యె
యువతీ జనంబుల • యొప్పుఁ గాంచఁగఁ గోరు
చక్షువుల్ నిను గాంచఁ • జాలవయ్యె
పొరుగిండ్ల వైపు పోఁ • నురఁగి మత్తెక్కు నా
చరణముల్ నీ వైపు • తిరుగ వయ్యె
యేమి సేయుదు చేసిన్న • నేమి ఫలము
వీని నన్నైన నున్ జేర్చ • సిద్ధము గాను ॥౯౦॥ 90

సీ॥ ములు కోలతోఁ దోల • నలరెఁ గాక యెద్దును
శూలంబుతోఁ దోఁప • శుభము గలదె
భుజమున్నైఁ గావడిఁ • బూని తేవలెఁగాక
జలము త్రాగి మోయఁ • గలదె సుఖము
పైఁడి భూషణముల • ఫలమందు నేగాని
నాగభూషణులఁ గట్టు • నాకె మేమి
పట్టు సకలాలముల్ • గట్టరాదె జెదఁ
గాని చర్మముఁ గట్ట • ఘనత గలదె
యన్నమును మాని విషమును • దిన్న నీకు
యిట్టి నేతలు గాక మ • రెట్టి పబ్బు ॥౯౧॥ 91

శ్రీ సకలేశ్వర శతకము.

సీ॥ చని కాళహస్తిఁ గోఁ • జన్మ మే విసఁదొలి
జన్మ పాపంబులు • నమసి పోవు
శ్రీశైల మను మహా • క్షేత్రంబు దర్శింప
నత్యంత జన్మ రా • హిత్య మొదవు
నమరు సద్భక్తితో • నరుణాచలం బనఁ
దల లేని మోక్షము • గలుగు చుండు
నల వారణాశిలో • నంత రించిన నీదు
సాన్నిధ్య మబ్బు ని • స్సంశయముగ
వీని నెఱిఁగిన వాఁడే పో • విబుధ వరుఁడు
నిన్నెఱింగిన వాఁడె పో • నీతి ధనుఁడు ॥గిరి॥ 92

సీ॥ తొలి జన్మమున నీదు • లలిత సద్భక్తి యొ
కించు కేనియును బ్రా • ప్తించు వాఁడు
పుడమి నిర్జరుఁ డౌచుఁ • దోడర జన్మించి జ్ఞా
నైశ్వర్య సమితి నే • నవనిఁ జెలఁగి
సర్వ లక్షణ సత్య • శాంతి చిత్తంబున
నొప్పి నమరు చెంతి • నొనరఁ జేరి
వాని దాదయు చేక • వర్ధిల్లి తుదకు నీ
సాయుజ్య మంద ని • స్సంశయముగ
నట్టి నీభక్తిఁ గల్గిన • యట్టి వారె
గాక బ్రాహ్మణులని వేఱ • [illegible]లరె ధరణి ॥గిరి॥ 93

శ్రీ వకశేశ్వర శతకము.

సీ॥ తనుమధ్యమున శిఖ • స్థానంబు హేమ పుం
గాంకితోఁ జెలువందు • నంతదాని
కినిగు చాంకకు మధ్య • మునఁ గుక్కుటాభమై
యొప్పు నాభిస్థాన • ముండుదాని
మధ్య నొప్పెడి నాభి • మహాశ సుషుమ్నకు
ఎట్టు డెబ్బది రెండు • వట్టి నాళ్ళ
వాఁటితోఁ బనినాళ్లు • వన్ని కెక్క ము నుండు
వానిలో ముఖ్యాంశ • ధారమైన
తగుచుఁ బరఁగుచు నుండు నీ • యాదిభక్తి
యుంచి ధ్యానించువారలు • ముక్తిఁ జెందుదు ॥గి॥

సీ॥ గంగాది నదులఁ • గ్రుంకు లిడుటకన్న
ధర్మశాస్త్ర పాద తీ • ర్థంబె గొప్ప
కాశీ పురంబున • గంగా క్షేత్రాళి
కన్న సుజ్ఞానులఁ • గనుటె గొప్ప
మహిలోన దానధ • ర్మములఁ జేయుట కంటె
నొక జ్ఞాని శిష్యుఁడై • మొనఁగ గొప్ప
కనుపట్టు దేవతా • లిని గొల్చుకంటెను
పరిజ్ఞాని పాద సే • వనమె గొప్ప
యరయ జ్ఞాని వసంగ నీ • వగుటఁ జేసి
నిన్నుఁ గొల్చుటయే గొప్ప • నిగమవంద్య ॥గిరి॥

సీ॥ శుద్ధయంబువను స్నాన • మొనరించి నిర్మల
స్థలమందు కడు సుఖా • సక్తి నుండి
నిశ్చలుండై శివ • నేత్రము ల్మోడించి
ఘూావు మనము లొక్క • చోటనిల్పి
యమల చిత్కళ పూర్ణ • మగు నీదు రూపంబు
హృదయాంత రంబునం • బదిల పఱచి
పరమ సద్గురు కృపా • బలముచే బ్రణవంబు
జపి యించు చును వీత • సంగు డగుచు

పూర్వ భవ సంచితాదులఁ • బోనడంచి
నిన్ను దర్శించు వాఁడె పో • నిర్మలుండు ॥గిరి॥ 96

సీ॥ నినుఁ గొల్చి కాదె రా • వణుఁడు శ్రీరాము చే
తను గూలి సాయుజ్య • మును గడించె
నినుఁ బ్రతిష్ఠించియే • యిన కులుండా రావ
ణునిఁ జంపినట్టి హ • త్య నుద్యజించె
నినుఁ బూజ సల్పియే • హనుమంతుఁ డా రామ
చంద్రుని భక్తుఁడై • జగతిఁ దనరె
నిను సేవఁ జేసి ప • వనుఁడు పూతాత్ముఁడై
హనుమంతుఁ గాంచి పా • వనతఁ బొందె

ఇన్ని విధములఁ గాంచిన • నిన్నుఁ బూజ
సేయువారికి మోక్షంబు • చేరు వయ్య ॥గిరి॥ 97

సీ॥ భావనా పాంచిత • భక్తి గుణోన్ముక్త
మగు నీ సత్స్మర • ణాంబకముల
కాము పురమునం • గలుగు లోభాది నీ
చపు శత్రువుల నెల్ల • నరగఁ గూల్చి
ప్రణవ మంగళ వాద్య • పటలి నాలించుచు
శాంతాది సకల భూ • షణుఁడు నగుచు
హర్ష సామ్రాజ్య సిం • హాసనాంచితుఁడు నై
లలిత సాయుజ్యంపు • లక్ష్మిఁ గూడి
పరఁగి బ్రహ్మాదు లెల్లను • బ్రస్తుతింప
పరమసౌఖ్యంబుగాంచు నీ • భక్తవరుఁడు ॥గి॥ 98

సీ॥ దక్షక న్యోద్వాహ • దీక్ష నీవుండిన
నాఁడు దక్షుఁడను • మాడ లేదె
నీ జటాస్థలి గాన • నేరక మిథ్య వ
ల్కంగ శాపంబుని • య్యంగ లేదె
చెలఁగి మార్కండేయుఁ • జిర జీవిఁ జేసిన
నాఁటి ప్రఖ్యాతను మాపి • నావు గాదె
శ్రీ శంకరుండవై • చెలఁగి వాదంబున
మించి యోటమిని బొం • దించ లేదె
ఇట్లు ప్రోవను మిగుల వం • చించి నట్టి
నీవు నాశ్రిత మాపి స • న్నోవ లేవ ॥గి॥ 99

సీ॥ తనరు శ్రీ తుంగభ • ద్రాతీర మందున్న
నందూరు గ్రామ మం • దుండు వాఁడ
కౌశిక గోత్ర సం • కలితుండ భక్తి గో
పేంద్ర వంశంబున • న్వాల యువాఁడ
చెలగు శ్రీ నందూరి • శివ రామయకు సుంద
రాంబ కుద్భవ మంది • నట్టి వాఁడ
ఘనుఁడు సుబ్బారాయు • కవిత మే నల్లుండ
లక్ష్మీనృసింహాఖ్య • లక్షితుండ
నీకు శతకమాల శత పత్రి • మిచ్చి నాఁడ
తప్పు లున్నను మన్నించి • దయను జూడు ॥గిరి॥ 100

సీ॥ మంగళం బగును మా • మహాళా మనోహారి
లింగ జాంకి జయ • మంగళంబు
సంగ విధ్వంస వి • శారదోజ్జ్వలునకు
భాసిత కీర్తికి • మంగళంబు
గంగాంగ నానగ • శృంగార మాళికి
సంగీత హితునకు • మంగళంబు
ప్రమథ గణానేక • పరి వేష్టి తునకును
గాంగేయ ధన్వికి • మంగళంబు
పాడి నకలేశ నీకు ని • వాళి గాఁగ
నీ శతక రాజ మంకితంఁ • బే నొనర్తు ॥గిరి॥ 101

పేజి	పద్యము	తప్పు	ఒప్పు	పేజి	పద్యము	తప్పు	ఒప్పు
3	4	వంత	చింత	22	42	వహ్నినవ్రైన	గవహ్నినవ
	5	రాసి	రాశి			చాల్చునే	చాలుచు
5	8	ద్రృంచి	ద్రృంచి		53	యతే ద్రి	యతీంద్రి
	9	రాపి	రాశి	31	61	కణించు	గణించు
6	10	దద్ది	దరయ	32	62	వేదములుశా	శాస్త్రముల
		సౌమ్మండ్రు	సౌమ్మను			ప్త్రంబులు	వేదంబులు
	11	బునను	బుతుం	34	67	సిట్టి	నట్టి
		నీ న్న	నీవున్న	37	73	నూనులః	మానులు
7	13	పావ	భోగి	41	81	విద్య	విద్యా
8	15	నిమిడి	యిమిడి	44	87	మ్మ్రసన	మ్మ్రనివ
10	18	బులైలనప్పు	ముగ్గాజెలంగ	45	88	రుహాప్రి	రుహాప్రి
12	22	పెడ	పెర			తోటి	వలరి
		గాన	జేగ		39	జోటి	నుదతి
	23	లైన	లైన	17	33	సౌందర్య	కాంతితో
	28	కోటి	నైక	19	37	మాన్యక్షై	మాన్యక్షై